TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.12, Himayatnagar, Hyderabad-500029,Telangana State, Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

14.11.2015

## కార్మికుల జీవితాలకు అద్దం పట్టిన 'మట్టి మనుషులు'

ప్రముఖ దర్శకుడు బి.నర్సింగ్‌రావు దర్శకత్వం వహించిన మట్టిమనుషులు చిత్రం తెలంగాణ గ్రామీణ వలస కార్మిక జీవితానికి అద్దం పట్టేలా ఉందని వక్తలు అన్నారు. తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ లోని దక్కన్ అకాడమీలో వారం వారం జరిగే చర్చలో భాగంగా 200వ చర్చగా 'మట్టి మనుషులు' చిత్రంపై చర్చాగోష్ఠి జరిగింది.వక్తలుగా ఈ సినిమాలో నటించిన శ్రీ యాదయ్య, ప్రొ.పి.ఈశ్వరయ్య, నటుడు శ్రీ మాణిక్ వక్తలుగా పాల్గొన్నారు. కె.ముఖర్జీ, యం.వేదకుమార్ నిర్మాణసారథ్యంలో రూపొందిన ఈ చిత్రం ఆనాటి సామాజిక విలువలను చిత్రీకరించిందని వక్తలు అన్నారు.

అర్చన, మోహిన్ అలీ బేగ్, నీనా గుప్తా తదితరులు నటించిన ఈ చిత్రానికి ఎ.కె.బీర్ సినిమాటోగ్రఫీ అందించారు. కార్మికులు, భవన నిర్మాణ కూలీల జీవితాలు ప్రధాన కథాంశంగా ఈ చిత్రం రూపుదిద్దుకుంది. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రం డిప్లొమా ఆఫ్ మెరిట్ అవార్డును అందుకుంది. 1990లో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో ఈ చిత్రం ప్రదర్శితమైంది.

పల్లెల నుంచి పట్టణాలకు వలసలు, వడ్డీ వ్యాపారులు, కార్మికులు, మధ్యవర్తులు, నిర్మాణ రంగంలో ప్రమాదాలు, మహిళల వ్యథలు, సాయం పేరుతో చేసే మోసాలు, ...ఇలా జీవితాల్లోని ఎన్నో అంశాలు ఈ చిత్రంలో కనిపిస్తాయని వక్తలు పేర్కొన్నారు కమర్షియల్ సినిమాలకు భిన్నంగా రూపుదిద్దుకున్న ఈ సినిమా అప్పట్లో ఎంతో సంచలనం సృష్టించిందన్నారు.

జీవితంపై ఎన్నో ఆశలు పెంచుకున్న ఓ గ్రామీణ నిరుపేద కార్మికురాలి ఆశలు ఎలా రాలిపోయాయో ఈ చిత్రం కళ్ళకు కట్టినట్లుగా చూపింది. విలువలు వదిలేసిన భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక మహిళ జీవితాన్ని ఎలా ఛిద్రం చేసిందో ఇందులో చూడవచ్చు. మనుషుల్లో దిగజారిన విలువలు, వ్యసనాలు, వీడిపోని మమతలు, అంతులేని ఆవేదనలు....అన్నింటికీ ఇచ్చిన దృశ్యరూపమే 'మట్టి మనుషులు'.

ఈ సినిమా చూస్తుంటే తెరపై నిజజీవితం దర్శనమిస్తున్నట్లుగా ఉంటుంది. ఆయా పాత్రలు ప్రాణం పోసుకొని మన పక్కనే సంచరిస్తున్నట్లుగా, మనం కూడా ఆ పాత్రల్లో ఒకరిగా అనిపిస్తుంటుంది. ఇలాంటి భావన కలిగించడం అన్ని రకాలుగా అత్యున్నతస్థాయి విలువలు కలిగిన చిత్రాలకు మాత్రమే సాధ్యమని అలాంటి చిత్రాల్లో ఒకటిగా 'మట్టి మనుషులు' అని వక్తలు అన్నారు. ప్రభుత్వాలు తమ ఉదాసీన వైఖరి విడనాడాలని ఉద్యోగసంఘాల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్.జీవన్‌కుమార్, జి.రామారావు, భూపల్లి నారాయణ, కె.సదన్‌తేజ్, టి.ఓంప్రభాష్, డి.అంజయ్య, , ఎ.నందగోపాల్, కె.శ్రీనివాస్, ఎం.సుధాకర్, ఎం.ఎ.గఫర్ తదితరులు పాల్గొన్నారు.

**నీరజ**

**టిఆర్‌సి**